క్లుప్తంగా

సమగ్ర శిక్ష అభియాన్ జేఏసీ ఏర్పాటు



వర్ని: ఉమ్మడి వర్ని మండల సమగ్ర శిక్ష అభియాన్ జేఏసీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్.గంగారాం, ఉపాధ్యక్షురాలుగా స్వప్న, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ సరస్వతి, సహాయ కార్యదర్శిగా ఎం.సాయిలు, కోశాధికారిగా స్వర్ణకుమారి, కార్యవర్గ సభ్యులుగా వసుంధర, విజయలక్ష్మి, శ్రీనివాస్, సాయిబాబా ఎన్నికయ్యారు.

అంబులెన్స్ ప్రారంభం



వర్ని: మండలానికి కొత్తగా మంజూరైన 108 అంబులెన్సును గురువారం రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సింగంపల్లి గంగారాం ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు వెలగపూడి గోపాల్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్లాల్ గిరి, మండల ఉపాధ్యక్షుడు బాలరాజు, సహకార సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సాయిబాబా, సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నాని బాబు, శ్రీనగర్ సర్పంచ్ రాజు, మల్లారం సర్పంచ్ కన్నిరాం పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సభ్యుల ప్రమాణస్వీకారం



ఆర్మూర్‌టౌన్: నవనాథపురం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు గురువారం ప్రమాణస్వీకారం చేశారు. స్థానిక లయన్స్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ భక్త్వేష్వర్‌రావు, ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ శ్యామ్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌దాస్, పృథ్వీరాజ్, కోశాధికారి రఫీద్దీన్ తోపాటు ఏడుగురు కొత్త సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు నర్సారెడ్డి, మల్లారెడ్డి, శ్రీకాంత్, శశిధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్లు

బాల్కొండ: ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్సెస్సీ, ఇంటర్‌లో 2023–24 ఏడాదికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కో ఆర్డినేటర్ ఇందిర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10వ తేదీ లోగా బాల్కొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దరఖాస్తులు పంపాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9849828511 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఓపెన్ జిమ్ ప్రారంభం



వేల్పూర్: వేల్పూర్ మినీ స్టేడియంలో ఓపెన్ జిమ్‌ను గురువారం డీసీసీబీ వైస్ చైర్మన్ కె.రమేశ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓపెన్ జిమ్ వల్ల క్రీడాకారులకు, యువకులకు ఎంతగానో ఉపయోగం అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్‌టీఏ సభ్యుడు రేగుల్ల రాములు, సర్పంచ్ తీగెల రాధామోహన్, ఉప సర్పంచ్ పిట్లసత్యం, ఎంపీటీసీ మొండి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్‌లో గురువారం పలువురి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ ఆర్మూర్ మండల అధ్యక్షుడు ఆలూర్ శ్రీనివాస్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుమ్మాజి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మోతె భోజకళ చిన్నారెడ్డి, సొసైటీ చైర్మన్ కళ్లెం భోజరెడ్డి, ఎంపీటీసీ మర్కంటి మల్లేష్ పాల్గొన్నారు.

బాల్కొండ: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీకాంత్, నాయకులు లింగాగౌడ్, దాసరి వెంకటేశ్, సాగర్ యాదవ్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

బీమా మంజూరు పత్రాల అందజేత



కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్‌లోని ఇద్దరి రైతు కుటుంబాలకు మంజూరైన బీమా మంజూరు పత్రాలను భీమ్‌గల్ ఏడీఏ మల్లయ్య గురువారం అందజేశారు. రూ. 5 లక్షల చొప్పున బీమా మంజూరు కాగా బాధితుల ఇంటికి వెళ్లి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవేందర్, చిన్నారెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్

- రుణమాఫీ ప్రకటనతో జిల్లా వ్యాప్తంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

సాక్షి, నెట్‌వర్క్: రైతులకు అమలు చేస్తున్న రెండో విడత రుణమాఫీని అమలుకు సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించడంతో రైతులు గురువారం సంబరాలు చేసుకున్నారు. సీఎంతో పాటు స్థానిక ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. మాక్లూర్ మండలం చిక్లీలో జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు సంబరాల్లో పాల్గొని సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అంటూ కొనియాడారు. కాగా మంత్రి ప్రశాంత్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



చందూర్‌లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు, బీఆర్ఎస్ నాయకులు



వర్నిలో..



రెంజల్‌లో..



ఎడపల్లి: రానకలాన్ గ్రామంలో..



సాలూరలో..



బోధన్ ఏఎంసీలో..



వేల్పూర్: అంక్సాపూర్‌లో..



మెండోరాలో..



ముప్కాల్: వెంచిర్యాల్ గ్రామంలో..



ఆర్మూర్: ఆలూర్‌లో..



మాక్లూర్: అమ్రాద్‌లో..



డొంకేశ్వర్: మారంపల్లిలో..



బాల్కొండలో సీఎం కేసీఆర్ ఫొటో ఉన్న ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న రైతులు, నాయకులు

నులి పురుగుల నివారణకు మాత్రల పంపిణీ



మాక్లూర్‌లో విద్యార్థులకు మాత్రలు ఇస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు, డీఎంహెచ్‌వో సుదర్శనం



ఆర్మూర్: కోమన్‌పల్లి గ్రామంలో..

సాక్షి, నెట్‌వర్క్: చిన్నారుల్లో నులి పురుగుల నివారణకు సంబంధించిన మాత్రలను మాక్లూర్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు మందులను వేశారు. జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని డీఎంహెచ్‌వో సుదర్శనం, మాక్లూర్ వైద్యాధికారి సరిత ఆధ్వర్యంలో అల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు అందించారు. డొంకేశ్వర్, రెంజల్, ఆర్మూర్‌లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులకు మాత్రలు వేశారు.



రెంజల్ హైస్కూల్‌లో..



మెండోరా మండలం బుస్సాపూర్‌లో..

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

నందిపేట్: తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని ఆంధ్రనగర్‌లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ రేఖ పేర్కొన్నారు. సర్పంచ్ రామారావు, డాక్టర్ శ్రావణి, ఏఎన్ఎం వినోద, అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, రాధిక, ఆశ, అరుణ పాల్గొన్నారు.

వర్ని(చందూర్): తల్లిపాలను పుట్టిన బిడ్డకు మూడేళ్లపాటు పట్టించాలని బోధన్ సీడీపీవో జానకి వెల్లడించారు. చందూర్‌లో గర్భిణులకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్లం సాయి రెడ్డి, ఉప సర్పంచ్ శేఖర్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ మమత పాల్గొన్నారు.



చందూర్‌లో గర్భిణులకు సీమంతం చేస్తున్న ఐసీడీఎస్ సీడీపీవో జానకి

బోధన్: పట్టణంలోని బీటీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక రాథోడ్, అంగన్‌వాడీ టీచర్ శివకుమారి, సవిత, ఫరత్, ఆశావర్కర్లు సుజాత, సుగంధ, స్వరూప, శైలజ, 30వ వార్డు కౌన్సిలర్ వలీఉద్దీన్ తదితరులు తల్లిపాల గురించి అవగాహన కల్పించారు.

రుణమాఫీ మోసాన్ని ప్రజలు మరచిపోలేదు



వేల్పూర్: గత ఎన్నికల్లో ఇచ్చిన పంట రుణాల మాఫీని తక్షణమే అమలు చేయకుండా కాలయాపన చేసిన రాష్ట్ర ప్రభుత్వ మోసాన్ని ప్రజలు మరచిపోలేదని బిజేపీ నాయకులు ఆరోపించారు. బీజేపీ బాల్కొడ నియోజకవర్గ కన్వీనర్ మల్కన్నగారి మోహన్, మండల అధ్యక్షుడు ఏలేటి రమేశ్, నాయకులు బద్దం రాజారెడ్డి, తిరుపతిరెడ్డి, దురాజిరవి గురువారం వేల్పూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో సీఎం కేసీఆర్ రూ.లక్షలోపు ఉన్న పంట రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించి, ఐదేళ్లుగా ప్రజలను మోసగించారని ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో రుణమాఫీ ప్రకటించి లబ్ధిపొందాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇటీవల వచ్చిన వర్షాలకు పొలాల్లో ఇసుకమేట వేయడం వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ తహసీల్దార్‌గా గురువారం శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరించారు. నిర్మల్ జిల్లా నర్సపూర్ నుంచి ఆయన బదిలీపై వచ్చారు. రెవెన్యూకు సంబంధించిన సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

రుద్రూర్ తహసీల్దార్‌గా..



రుద్రూర్: రుద్రూర్ తహసీల్దార్‌గా ఎస్. వెంకటేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మెదక్ కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



రుద్రూర్‌లో అర్ధనగ్న ప్రదర్శనలో కార్మికులు



బోధన్‌లో ఆందోళన చేస్తున్న కార్మికులు

సాక్షి, నెట్‌వర్క్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బోధన్‌లో ఆయన కార్మికులకు మద్దతు ప్రకటించారు. రుద్రూర్‌లో కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన, మోర్తాడ్‌లో భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అండగా ఉంటామని నందిపేటలో టీడీపీ మండల అధ్యక్షుడు జావెద్ కార్మికులకు హామీ ఇచ్చారు. మాక్లూర్‌లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్, మోస్రాలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ సమ్మెకు మద్దతు ప్రకటించారు.



మోస్రాలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు



మాక్లూర్‌లో..



నందిపేట్‌లో కార్మికులకు మద్దతుగా టీడీపీ నేతలు



మోర్తాడ్‌లో భిక్షాటన చేస్తూ..

రోడ్డు పనుల కోసం కొనసాగుతున్న దీక్షలు

రెంజల్(బోధన్): బందల్ల రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని రెంజల్ గ్రామ రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. గ్రామంలోని గాంధీ విగ్రహం ముందు నిర్వహిస్తున్న దీక్షలు గురువారం నాటికి 37వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ట్రాక్టర్ ఓనర్స్ అసోషియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, అంజయ్య, అమ్రాజ్ రాజు, లోలపు హన్మాండ్లు, గౌరిజి రాజు, చుక్కరాజుగౌడ్, బుజ్జి(హన్మాండ్లు), కటికల శ్రీనివాస్, విరేందర్‌గౌడ్, రాజు, లోలపు నర్సయ్య, చింతల హన్మాండ్లు, గుమ్ముల లింగం తదితరులు పాల్గొన్నారు.



రెంజల్‌లో దీక్షలు చేస్తున్న రైతులు

వివాదాస్పద భూమిని పరిశీలించిన ఆర్డీవో

బాల్కొండ: మెండోరా మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆర్మూర్ ఆర్డీవో వినోద్‌కుమార్ అకాస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అంతకు ముందు మండలంలోని వెల్కటూర్ గ్రామంలో వివాదస్పదమైన భూమిని పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ సతీష్‌రెడ్డి, ఆర్ఐ సాయగౌడ్ తదితరులు ఉన్నారు.



మెండోరాలో తహసీల్దార్ ఆఫీసులో ఆర్డీవో

శివసేన నాయకుల ముందస్తు అరెస్టు



బోధన్: యూసీసీ బిల్లుకు సమర్థిస్తూ పార్టీలకు అతీతంగా బీజేపీ అధ్వర్యంలో గురువారం పట్టణంలో నిర్వహించ తలపెట్టిన ర్యాలీకి వెళ్తున్న శివసేన నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసులోటి గోపికిషన్, నాయకులు గౌతం గౌడ్, భూమయ్య, మధుబాబు, రవికిరణ్, శ్రీకాంత్,లింగం, శ్రీను, విజయ్, రుద్రఅనిల్, రాజు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ



నవీపేట: మండలంలోని మోకన్‌పల్లిలో యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు గురువారం భూమి పూజ చేశారు. విగ్రహదాత ఎమ్మెల్యేతో పాటు విరాళాలు ఇచ్చిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్‌రావ్, తెడ్డు పోశెట్టి, సంగెం శ్రీనివాస్, కిషోర్‌రావ్, హరీష్, బుచ్చన్న, అబ్బన్న, ప్రవీణ్, సూరిబాబు, జనార్ధన్, లింగం, శివాజీ యూత్ అధ్యక్షుడు చరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం



ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వ ఉద్యోగులకు విధి నిర్వహణలో బదిలీలు సహజం అని ఆర్డీవో వినోద్‌కుమార్ అన్నారు. స్థానిక టీఎన్జీవోస్ భవన్‌లో గురువారం బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ వేణుగోపాల్‌గౌడ్‌కు రెవెన్యూ ఉద్యోగులు వీడ్కోలు పలికారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో పాల్గొన్నారు. డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కాంత్‌రావు, టీఎన్జీవోస్ ఆర్మూర్ తాలూకా అధ్యక్షుడు, ల్యాండ్ అండ్ సర్వే డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శికారి రాజు, సీనియర్ అసిస్టెంట్ భరత్, ఆర్ఐ ఆశోక్‌సింగ్ పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – మెగ్-2(ఇంగ్లీష్)2డీ–11.10,1.50 4.30,7.10,9.50

స్క్రీన్-2 – బ్రో (తెలుగు) – 10.50, 1.45, 4.40, 7.35, 10.30

స్క్రీన్-3 – బ్రో (తెలుగు) – 10.20, 1.15, 4.10, 7.05, 10.00

స్క్రీన్-4 – బ్రో (తెలుగు) – 11.10, 6.30 ఓపెన్ హైమర్ (ఇంగ్లీష్)–2.40 రాఖ జౌర్ రాణీ కీ ప్రేమ్ కాహానీ (హిందీ) – 10.00

సంక్షిప్తం

రామచంద్రయ్యకు నివాళి

మాక్లూర్: ఇటీవల మృతి చెందిన అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి రామచంద్రయ్యకు గురువారం ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్ ఆధ్వర్యంలో మాణిక్‌భండార్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు గంగారాం, శివరాజ్, శ్రావణ్‌కుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పశువులకు నట్టల నివారణ మందు

బాల్కొండ: ముప్కాల్ మండలం కొత్తపల్లిలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం పశువులకు ఉచితంగా నట్టల నివారణ మందులు, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మారెల్లి విష్ణు, వైద్యాధికారి గౌతంరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్: మండలంలోని కొత్తపల్లిలో పశువైద్యాధికారులు కిరణ్‌దేశ్‌పాండే, ఉమా సహేర్ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత నట్టల నివారణ మందు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వేములపల్లి సుబ్బారావు, పశువైద్య సిబ్బంది టి వినిత, జైల్‌సింగ్, గంగాజమున, పాషా, శ్రీనివాస్, సాజిద్, దిలీప్, బేగ్‌లు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాలపై ఆంక్షలు సరికాదు

బోధన్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు, మీడియా ప్రతినిధులు వెళ్లకుండా ఆంక్షలు విధిస్తూ విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి పేర్కొన్నారు. గురువారం స్థానిక పీఆర్‌టీయూ భవన్‌లో ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థి సంఘాలను వెళ్లకుండా అడ్డుకునే హక్కు ప్రభుత్వానికి లేదన్నారు. పాఠశాలలను సందర్శించి మౌళిక సౌకర్యాల కోసం నిరంతరం పోరాడుతామని, ప్రభుత్వం నిర్బంధం విధించి కేసులు నమోదు చేసినా తగ్గేదిలేదన్నారు. నాయకులు మణికంఠ రెడ్డి, అద్నాన్, గంగాప్రసాద్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం లక్కీ డ్రా

కమ్మర్‌పల్లి: మండల కేంద్రమైన కమ్మర్‌పల్లిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం రెవెన్యూ అధికారులు గురువారం లక్కీ డ్రా తీశారు. 29 మందిని అర్హులుగా గుర్తించగా వీరిలో డ్రా ద్వారా 19 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్‌కుమార్, ఆర్ఐ శరత్, ఎంపీపీ గౌతమి, ఎంపీటీసీ సుధాకర్, బద్రి, మురళి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిక

బోధన్: బోధన్‌కు చెందిన వీఆర్ఎస్ తీసుకున్న ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు బర్ల రాములు గురువారం బీఎస్పీలో చేరారు. ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి గైని గంగాధర్, నియోజకవర్గ ఇన్‌చార్జి సింగాడే పాండు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా బర్ల రాములు నియమించినట్లు తెలిపారు.

రేపటితో రైతు బీమాకు గడువు పూర్తి

డొంకేశ్వర్(ఆర్మూర్): రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు శనివారంతోగడువు ముగియనుందని జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023 జూన్ 18 వరకు పట్టాదారు పుస్తకం, ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలు పొందిన రైతులు అర్హులన్నారు. బీమా కోసం పట్టాతో పాటు ఆధార్ జిరాక్స్, నామినీ వివరాలతో మండల వ్యవసాయాధికారులకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.



యం.మధుసూధన్ (ACO) : 9951027699
రాంనాథ్ (నిజామాబాద్ అర్బన్ & రూరల్) : 7997958181
ఎ.శివ (ఆర్మూర్) : 9848956776
పి.కళ్యాణ్ (బోధన్) : 83281 91021
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)

Office mail : nzbadvt@gmail.com